విషయం: PM-KUSUM పథకం కింద యూనిట్ టారిఫ్‌ను ₹3.13 నుండి ₹2.98కు తగ్గించే ప్రతిపాదనపై అభ్యంతరాలు
మహోదయులకు,
తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (TGERC) విడుదల చేసిన ప్రజా నోటీసు ప్రకారం, GST తగ్గింపును కారణంగా చూపుతూ యూనిట్ టారిఫ్‌ను ₹3.13 నుండి ₹2.98కు తగ్గించే ప్రతిపాదనపై మా అభ్యంతరాలను వినయపూర్వకంగా తెలియజేస్తున్నాము.
మా మధ్య కుదిరిన Power Purchase Agreement (PPA) లో యూనిట్ ధర ₹3.13గా స్పష్టంగా పేర్కొనబడింది. ఒకసారి PPA అమలులోకి వచ్చిన తర్వాత, ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనలు మరియు మార్గదర్శకాలకు విరుద్ధంగా యూనిట్ ధరను ₹2.98కు ఏకపక్షంగా తగ్గించడం అన్యాయమే కాక చట్టబద్ధం కూడా కాదు.
కొన్ని సౌర పరికరాలపై GST 5%కు తగ్గిన విషయం నిజమే. అయితే అదే సమయంలో సౌర పరికరాలు, ఇతర ముడి పదార్థాలు, రవాణా వ్యయాలు, కార్మికుల వేతనాలు, ఫైనాన్స్ వ్యయాలు మరియు ఇతర నిర్మాణ ఖర్చులు గణనీయంగా పెరిగాయి. కాబట్టి GST తగ్గింపు వల్ల ప్రాజెక్టు వ్యయం తగ్గలేదు; వాస్తవానికి మొత్తం వ్యయం పెరిగింది.
PPAలో పేర్కొన్న ₹3.13 యూనిట్ ధరను ఆధారంగా చేసుకొని లబ్ధిదారులు పెట్టుబడులు పెట్టి, బ్యాంకు రుణాలు తీసుకొని ప్రాజెక్టులను ఏర్పాటు చేశారు. ఇప్పుడు టారిఫ్‌ను తగ్గించడం వల్ల ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యత తీవ్రంగా దెబ్బతిని, లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది.
కాబట్టి, PPAలో నిర్ణయించినట్లుగా యూనిట్‌కు ₹3.13 టారిఫ్‌ను యథాతథంగా కొనసాగించి, ₹2.98కు తగ్గించే ప్రతిపాదనను ఉపసంహరించవలసిందిగా వినయపూర్వకంగా కోరుతున్నాము.
భవదీయులు,
(సంతకం)
పేరు: Raile Karnakar.
PPA హోల్డర్ నెం.: 382.
తేదీ: 28.06.2026.

***ROYAL KARNAKAR***
***9701094484***